# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

ఆదివారం 30 మార్చి 2025 పేజీలు 8


## గంజాయితో పట్టుబడిన కూకట్‌పల్లి కాలేజ్ విద్యార్థులు.. విలువ రూ.లక్ష పైనే..

హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ కూకట్ పల్లిలో భారీగా గంజాయి బయటపడుతోంది. ఇటీవలే బీటెక్ విద్యార్థులను అరెస్టు చేసిన పోలీసులు.. తాజాగా మరో కాలేజ్ విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. చదువుకునే సమయంలో డబ్బు కొరకు అడ్డదారులు తొక్కుతూ చివరికి గంజాయి సరఫరాకు అలవాటు పడిన విద్యార్థులను పోలీసులు -2 లో



## కొత్త జీవితానికి నాంది...

# ఉగాది



తెలుగు పంచాంగం ప్రకారం తెలుగు ప్రజలు కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టేది ఉగాది పండగతోనే. అందుకే ఈ పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉంది. పురాణాల ప్రకారం చైత్రశుద్ధ పాడ్యమినాడే ఈ సృష్టి ప్రారంభమైందని నమ్ముతారు. శాలివాహన శకం మొదలైంది కూడా ఉగాది రోజు నుంచే. ఈ పండగను తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక ప్రజలు ఉగాది పేరుతోనే జరుపుకుంటారు. అలాగే మహారాష్ట్ర, గోవాల్లో గుడిపడ్వా పేరుతో నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతారు. -2లో

హైదరాబాద్ పెన్ పవర్:



- ప్రకొతి పండుగ ఉగాది
- షడ్రుచుల సమ్మేళనం ఉగాది పచ్చడి
- సకల పాపహరణం పంచాంగ శ్రవణం
- ఒక్కో ఉగాదికి ఒక్కో పేరు
- శనివారంతో క్రోధినామ సంవత్సరానికి వీడ్కోలు ..విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం



## కొడంగల్ అభివృద్ధికి ఎవరూ హైదరాబాద్ రావాల్సిన అవసరం లేదు

- చిట్టీ రాసిస్తే చాలు కొడంగల్ వచ్చి పనులు పూర్తి చేస్తానన్న ముఖ్యమంత్రి
- ఒక్క సంతకంతో కొడంగల్‌ను వెతుక్కుంటూ అన్నీ అక్కడకే వస్తాయని వ్యాఖ్య
- ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన రేవంత్ రెడ్డి
- తెలుగు ప్రజలకు ముఖ్యమంత్రి ఉగాది శుభాకాంక్షలు



హైదరాబాద్ పెన్ పవర్:కొడంగల్ అభివృద్ధి కోసం ఎవరూ హైదరాబాద్ రావాల్సిన అవసరం లేదని, ఒక లేఖ రాసిస్తే తానే స్వయంగా కొడంగల్‌కు వచ్చి పనులన్నీ పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌ను -2 లో

## పట్నం చేతికా ? పతంగ్ కా? హాట్ టాపిక్‌గా లోకల్ బాడీ ఎమ్మెల్సీ స్థానం



హైదరాబాద్ పెన్ పవర్: స్థానిక సంస్థల లోకల్ బాడీ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడింది. శుక్రవారం (మార్చి 28) ప్రారంభమైన నామినేషన్ల పర్వం ఏప్రిల్ 4వ తేదీ వరకు సాగనుంది. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఓటర్లుగా హైదరాబాద్ జిల్లా పరిధిలోని కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు ఉంటారు. -2 లో

- మెజార్టీ ఓట్లు ఎంఐఎం పార్టీకే
- ఎంఐఎం మద్దతులో కాంగ్రెస్ పోటీ చేస్తుందా?
- గెలుపు కోసం ఇరు పార్టీల మధ్య సపోర్ట్ మస్ట్
- బీజేపీ, బీఆర్ఎస్ కు ఉన్నది అరకొర సీట్లే
- హాట్ టాపిక్ గా లోకల్ బాడీ ఎమ్మెల్సీ స్థానం

# కొత్త జీవితానికి నాంది...ఉగాది

- మొదటి పేజీ తరువాయి

వసంత కాలంలో వచ్చే ఉగాదిని యుగాది అని కూడా అంటారు. అంటే కొత్త యుగానికి ఆరంభం అని అర్థం. చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం ఈ సారి ఉగాది మార్చి 30వ తేదీన జరుపుకోనున్నారు. ఈ సారి తెలుగు వారు శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అడుగుపెడుతున్నారు. ఈ రోజున తెలుగువారంతా వేకువజామునే నిద్రలేచి ఇళ్లు, వాకిళ్లు శుభ్రపరచుకుంటారు. ఇంటిల్లిపాదీ తలస్నానం చేసి కొత్త బట్టలను ధరిస్తారు. ప్రతి తెలుగు లోగిలి మామిడి తోరణాలతో వెలిగిపోతూ ఉంటుంది. ఇష్టదేవతలకు పూజల చేసి రకరకాల పిండివంటకాలు చేసుకుని ఉగాది పండగనాడు తెలుగువారు ఉల్లాసంగా, సంతోషంగా గడుపుతారు. ముఖ్యంగా ఉగాది పచ్చడి తినకుండా, కొత్త ఏడాదిలో తమ భావి జీవితం ఎలా ఉంటుందో చెప్పే పంచాంగా శ్రవణం వినకుండా ఈ పండగ పూర్తి కానే కాదు.



**ఉగాది ఎలా జరుపుకోవాలి?**

ఉగాది పచ్చడిలోని షడ్రుచులు (ఆరు రుచులు) జీవితంలో ఎదురయ్యే వివిధ అనుభవాలకు సంకేతాలు. కొత్త ఏడాదిలో అడుగుపెట్టిన తర్వాత మంచి, చెడు ఇలా ప్రతి అనుభవాన్ని సమానంగా స్వీకరిస్తూ ముందుకెళ్లాలనేదే ఉగాది పచ్చడి తినడం వెనక ఉన్న పరమార్థం.

ఉగాది పచ్చడిని తప్పకుండా కుటుంబసభ్యులతో కలిసి తినాలని పురాణాలు చెబుతున్నాయి. మామిడికాయ, చింతపండు, బెల్లం, వేపపువ్వు, ఉప్పు, కారం కలిపి ఉగాది పచ్చడిని తయారుచేస్తారు.

బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించిన రోజునే కొత్త పనులు మొదలుపెడితే శుభం చేకూరుతుందని ప్రజల విశ్వాసం. యుగానికి నాంది పలికిన ఈ రోజునే శ్రీ మహావిష్ణువు మత్స్యావతారమెత్తి వేదాలను సోమకుడి నుంచి రక్షించి బ్రహ్మదేవుడికి ఇచ్చారని పురాణాలు చెబుతున్నాయి.

ఉగాది రోజున కుటుంబసమేతంగా పంచాంగ శ్రవణం వినడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సారి తెలుగువారు అడుగుపెడుతున్న శ్రీ విశ్వావసు నామ సంవత్సరం విశ్వానికి సంబంధించినది. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం అన్ని రంగాల వారికి శుభసూచకం. కరవు కాటకాలు లేకుండా ప్రతి ఒక్కరూ భోగభాగ్యాలతో తులతూగుతారని, పంటలు బాగా పండేలా వాతావరణం అనుకూలిస్తుందని పంచాంగ నిపుణులు భావిస్తున్నారు.

**6 రుచులు... 6 ఆరోగ్య లాభాలు**

ఉగాది పచ్చడిని సేవించే ఆచారం శాలివాహన శకారంభం నుంచి మొదలైనట్లుగా చరిత్రకారులు చెబుతారు. సంప్రదాయ పద్ధతిలో ఉగాది పచ్చడిని కొత్త మట్టికుండలో
తయారు చేస్తారు. ఉగాది పచ్చడిలో వేపపూత, మామిడి పిందెలు, చింతపండు, ఉప్పు, మిరియాల పొడి, బెల్లం, అరటిపండు ముక్కలు ఉపయోగిస్తారు. వీటి వల్ల ఉగాది పచ్చడి ఆరురుచుల సమ్మేళనంగా తయారవుతుంది. ఉగాది పచ్చడిలో ఉపయోగించే పదార్థాలు, వాటి ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం....

**బెల్లం, అరటి పండు - తీపి**

బెల్లం తీపిగా ఉంటుంది. ఎండ వేడిమి వల్ల కలిగే అలసటను పోగొట్టి, తక్షణ శక్తినిస్తుంది. బెల్లాన్ని అరటిపండుతో కలిపి తీసుకోవడం శ్రేష్ఠమని ఆయుర్వేదం చెబుతోంది. అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. అధిక రక్తపోటు, మూత్రపిండాల సమస్యలను అరటిపండు నిరోధిస్తుంది.

**చింతపండు - పులుపు**

ఉగాది పచ్చడి తయారీకి పాత చింతపండు ఉపయోగించడం మంచిది. పాత చింతపండు ఉష్ణాన్ని, వాత దోషాలను తగ్గిస్తుంది. బడలికను పోగొడుతుంది. జఠరశక్తిని పెంచుతుంది. మూత్రవిసర్జన సజావుగా సాగేందుకు దోహదపడుతుంది. వేసవిలో చింతపండు రసం తీసుకోవడం వల్ల ఉష్ణదోషాలు తగ్గుతాయని ఆయుర్వేదం చెబుతోంది.

**ఉప్పు**

రుచులకు రారాజులాంటిది ఉప్పు. ఉప్పులేని పప్పులు, కూరలు, పచ్చళ్లు రుచించవు. ఆహారంలో అనునిత్యం ఉపయోగించే ఉప్పు త్రిదోషాలను%-% అంటే, వాత పిత్త కఫ దోషాలు మూడింటినీ పోగొడుతుందని ఆయుర్వేదం చెబుతోంది. అయితే, ఉప్పును మోతాదులోనే వాడాలి.

**మామిడి పిందెలు - వగరు**

మామిడి కాయలు ముదిరితే పులుపుగా ఉంటాయి గాని, పిందెలు వగరుగా ఉంటాయి. మామిడి పిందెల వగరుదనం లేకుంటే, ఉగాది పచ్చడికి పరిపూర్ణత రాదు. మామిడి పిందెలలో విటమిన్%-%సి పుష్కలంగా ఉంటుంది. మామిడి పిందెలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. శరీరంలోని త్రిదోషాలను హరించి, శక్తిని కలిగిస్తాయని ఆయుర్వేదం చెబుతోంది.

**వేపపూలు - చేదు**

వసంతారంభంలో వేపపూలను తినే ఆచారం దాదాపు అన్నిప్రాంతాల్లోనూ ఉంది. దీనిని 'నింబకుసుమ భక్షణం' అంటారు. షడ్రసోపేతమైన ఉగాది పచ్చడిలో వేపపూలను ఉపయోగించడం మన తెలుగువాళ్లకే చెల్లింది. వేపపూలు కఫదోషాన్ని, క్రిమిదోషాలను పోగొడతాయి. జీర్ణకోశ సమస్యలను నివారిస్తాయి.

**మిరియాల పొడి - కారం**

మిరియాలను నేరుగాను, పొడిగాను వంటకాల్లో తరచుగా వినియోగిస్తూనే ఉంటాం. మిరియాలు రుచికి కారంగా ఉన్నా, శరీరానికి చాలా మేలు చేస్తాయి. మిరియాలు కఫదోషాన్ని, విష దోషాలను హరిస్తాయి. చర్మవ్యాధులను అరికట్టడమే కాకుండా, జీర్ణశక్తిని, శరీరంలోని జీవక్రియలను పెంచుతాయి. అందుకే సంప్రదాయ ఆయుర్వేద ఔషధాల్లో మిరియాలను విరివిగా ఉపయోగిస్తారు.

## కొడంగల్ అభివృద్ధికి ఎవరూ హైదరాబాద్ రావాల్సిన అవసరం లేదు

- మొదటి పేజీ తరువాయి

వెతుక్కుంటూ అన్నీ అక్కడికే వస్తాయని ఆయన హామీ ఇచ్చారు.కొడంగల్ ప్రజలు వెళ్లి ఎవరినో, ఏదో అడగాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఈరోజు తన కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించారు. నియోజకవర్గ కేంద్రంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, తనకు పాలించే శక్తిని ప్రసాదించింది కొడంగల్ ప్రజలే అని అన్నారు. కొందరికి అధికారం కోల్పోయినందుకు దుఃఖం ఉండవచ్చుని, అలాంటి వారిని పట్టించుకోవద్దని వ్యాఖ్యానించారు. ముస్లిం సామాజిక వర్గానికి ఎక్కువ అవకాశాలు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీయే అని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి తన కొడంగల్ పర్యటనలో ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు.

**రేవంత్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది రోజున సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కొత్త సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## పట్నం చేతికా ? పతంగ్ కా? హాట్ టాపిక్‌గా లోకల్ బాడీ ఎమ్మెల్సీ స్థానం

- మొదటి పేజీ తరువాయి

మొత్తం 109 మంది ఓటర్లు ఇక్కడి స్థానిక సంస్థల ఎమ్మెల్సీని ఎన్నుకోవాల్సి ఉంటుంది. వీరిలో 81 మంది కార్పొరేటర్లు 28 మంది ఎక్స్ అఫీషియో సభ్యులున్నారు. ఎక్స్ అఫిషియో సభ్యుల్లో ఆరుగురు ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్సీలు, 15 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో బీజేపీ నుంచి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి (సికింద్రాబాద్ ఎంపీ), గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ తరఫున ముగ్గురు రాజ్యసభ సభ్యులు దామోదర్ రావు, సురేశ్ రెడ్డి, పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్యేలు ముఠాగోపాల్, కాలేరు వెంకటేశ్, మాగంటి గోపీనాథ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, ఎమ్మెల్సీ వాణీదేవి ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉంటారు. ఎంఐఎం తరఫున ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యేలు అక్బరుద్దీన్ ఒవైసీ, మాజిద్ హుస్సేన్, కౌసర్ మొహియుద్దీన్, జుల్ఫీకర్ అలీ, జాఫర్ హుస్సేన్, మొబిన్, బలాలతో పాటు ఎమ్మెల్సీ బేగ్ అలీ ఉన్నారు. కాంగ్రెస్ ఎక్స్ అఫీషియో సభ్యులుగా రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శ్రీగణేశ్, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, ఎంఎస్ ప్రభాకర్ రావు, అమీర్ అలీఖాన్, కోదండరాం(తెలంగాణ జన సమితి) కొనసాగుతున్నారు మొత్తంగా 28 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు. హైదరాబాద్ జిల్లా పరిధిలో 81 మంది కార్పొరేటర్లు, 28 మంది ఎక్స్ అఫీషియో సభ్యులున్నారు. 109 ఓట్లకు గాను పార్టీల వారీగా బలాలను చూస్తే ఎంఐఎంకు అత్యధికగా 49 ఓట్లున్నాయి. వీరిలో నలభై మంది కార్పొరేటర్లు మిగతా తొమ్మిది మంది ఎక్స్ అఫీషియో సభ్యులు. కాంగ్రెస్ పార్టీకి ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ అఫీషియో సభ్యులున్నారు. ఎంఐఎంకు ఉన్న సొంత బలం గెలుపునకు సరిపోయే అవకాశం లేదు. దీంతో కాంగ్రెస్ పార్టీ నుంచి మద్దతు తీసుకోవడమా..? లేదా మద్దతు ఇవ్వడమా..? అనే ది డిసైడ్ అయితే హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎవరన్నది తేలుతుంది.

అదే విధంగా బీఆర్ఎస్ కు 15 మంది కార్పొరేటర్లు తొమ్మిది మంది ఎక్స్ అఫీషియో సభ్యులున్నారు. బీజేపీకి 19 మంది కార్పొరేటర్లు, ముగ్గురు ఎక్స్ అఫీషియో సభ్యులున్నారు. ఇక్కడ ఎమ్మెల్సీగా గెలవాలంటే మద్దతు అనేది మస్ట్. దీంతో కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంకు మద్దతు ఇస్తుందా..? లేక ఎంఐఎం నుంచి మద్దతు తీసుకొని సొంత పార్టీ అభ్యర్థిని నిలబెడుతుందా..? అనేది హాట్ టాపిక్ గా మారింది.

# ‘ఎక్స్’ను అమ్మేసిన ఎలాన్ మస్క్.. ఎంతకు, ఎవరికో తెలుసా?

- తన ఏఐ స్టార్టప్ కంపెనీ ‘ఎక్స్ ఏఐ’కు ‘ఎక్స్’ను విక్రయించిన మస్క్
- 33 బిలియన్ డాలర్ల (రూ. 2.80 లక్షల కోట్లు)కు అమ్మినట్లు వెల్లడి
- అధునాతన ఏఐ టెక్నాలజీని ఎక్స్‌కు అనుసంధానించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:**టెస్లా, స్పేస్ ఎక్స్ సీఈఓ, ప్రపంచకుబేరుడు ఎలాన్ మస్క్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్’ (ట్విట్టర్)ను విక్రయించినట్టు మస్క్ ప్రకటించారు. అయితే, బయట వ్యక్తులకు మాత్రం కాదు. మస్క్ ఏఐ స్టార్టప్ కంపెనీ ‘ఎక్స్ ఏఐ’కు విక్రయించారు. ఈ మేరకు ఎక్స్‌లో మస్క్ పోస్ట్ చేశారు.
మొత్తం 33 బిలియన్ డాలర్ల (రూ. 2.80 లక్షల కోట్లు)కు ఎక్స్‌ను అమ్మినట్లు తెలిపారు. దీంతో ప్రస్తుతం ‘ఎక్స్ ఏఐ’ విలువను 80 బిలియన్ డాలర్లుగా మస్క్ పేర్కొన్నారు. అధునాత ఏఐ టెక్నాలజీని ‘ఎక్స్’కు అనుసంధానం చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని మస్క్ తన పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ‘ఎక్స్’కు 600 మిలియన్ల మంది యూజర్లు ఉన్నారు.
కాగా, టెస్లా, స్పేస్‌ఎక్స్‌లకు చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సలహాదారుగా పనిచేస్తున్న మస్క్ 2022లో ‘ట్విట్టర్’ అనే సోషల్ మీడియా సైట్‌ను 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. అనంతరం దాని పేరును ‘ఎక్స్’గా మార్చారు. ‘ఎక్స్’ను కొనుగోలు చేసిన తర్వాత సిబ్బందిని తొలగింపు, ద్వేషపూరిత ప్రసంగాలు, వినియోగదారు ధృవీకరణ తదితర అంశాలు అప్పట్లో ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఇక ‘ఎక్స్ ఏఐ’ను రెండేళ్ల కిందటే మస్క్ ప్రారంభించారు. “ఈరోజు మేము అధికారికంగా డేటా, మోడల్స్, కంప్యూట్, డిస్ట్రిబ్యూషన్, ప్రతిభను అనుసంధానం చేయడానికి ముందడుగు వేస్తున్నాం. ఇది ప్రపంచాన్ని ప్రతిబింబించడమే కాకుండా మానవ పురోగతిని మరింత వేగవంతం చేసే సమర్థవంతమైన వేదికను నిర్మించడానికి మాకు వీలు కల్పిస్తుంది” అని మస్క్ తన పోస్టులో పేర్కొన్నారు.

# ఇందిరా గాంధీ వల్లే ఈ పరిస్థితి: జమిలి ఎన్నికలపై
# వెంకయ్యనాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు

- ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం వైపు ఎన్డీయే సర్కారు మొగ్గు
- తాజాగా ఇదే అంశంపై సదస్సుకు హాజరైన వెంకయ్యనాయుడు
- ఇందిరాగాంధీ తనకు నచ్చని రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేశారని వెల్లడి
- దాంతో అసెంబ్లీ ఎన్నికల సమయాలు మారిపోయాయని వివరణ
- అంతకుముందు 1967 వరకు జమిలి ఎన్నికలు జరిగాయన్న వెంకయ్య




**హైదరాబాద్ పెన్ పవర్:**ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంపై ఎన్డీయే సర్కారు ఆసక్తి చూపిస్తోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలన్నది ఈ విధానం ముఖ్య ఉద్దేశం. ఇప్పటికే దీనిపై మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిషన్ కూడా ఏర్పాటైంది. కోవింద్ కమిషన్ నివేదికను కూడా సమర్పించింది. తాజాగా ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రాముఖ్యత–సవాళ్లు–ప్రభావం పేరిట కర్ణాటక చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో బెంగళూరులో సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలు ఆసక్తికర అంశాలు వెల్లడించారు. 1952లో తొలిసారి సార్వత్రిక ఎన్నికలు జరిగాయని, అనంతరం 1967 వరకు దేశమంతా ఒకేసారి ఎన్నికలు జరిగాయని వివరించారు. ఆ తర్వాత ఇందిరాగాంధీ వచ్చాక పరిస్థితి మారిపోయిందని అన్నారు. తనకు నచ్చని రాష్ట్రాల ప్రభుత్వాలను ఇందిరాగాంధీ రద్దు చేయడంతో... అసెంబ్లీ ఎన్నికల సమయాలు మారిపోయాయని వెంకయ్యనాయుడు తెలిపారు. గతంలో జమిలి ఎన్నికలు నిర్వహించింది కాంగ్రెస్ హయాంలోనే అని, మరి కాంగ్రెస్ పార్టీ ఇప్పుడెందుకు జమిలి ఎన్నికలు వద్దంటుందో చెప్పాలని నిలదీశారు.

## గంజాయితో పట్టుబడిన కూకట్‌పల్లి కాలేజ్ విద్యార్థులు.. విలువ రూ.లక్ష పైనే..

- మొదటి పేజి తరువాయి

అరెస్టు చేశారు. హైదరాబాద్ కూకట్ పల్లి ఏరియాలో గంజాయి సరఫరా జరుగుతున్నట్లు పక్కా సమాచారంతో SOT బాలానగర్ టీం దాడులు నిర్వహించింది. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హఫీజ్‌పేట రైల్వే స్టేషన్‌లో పట్టుబడ్డారు గంజాయి సప్లయర్స్. వీళ్ల దగ్గర రెండు కిలోల ఏడు వందల గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు సైబరాబాఫ్ SOT బాలానగర్ టీం ప్రకటించింది. రైలులో మహారాష్ట్ర పర్లీలో అమ్జాత్ అనే వ్యక్తి నుంచి గంజాయిని కొనుగోలు చేసి, హైదరాబాద్‌కు తరలించిన్నట్లు సమాచారంతో దాడులు నిర్వహించారు. కూకట్ పల్లి సిద్ధార్థ కాలేజ్ Occ విద్యార్థులు పాటిబాల వెంకట సత్య నర్సింహ స్వామి (20), గడ్డి దీపక్ వయస్సు (23) లను అరెస్టు చేశారు పోలీసులు. మహారాష్ట్రకు చెందిన అమ్జాద్ పరారీలో ఉన్నాడు. నిందితుల నుంచి రూ.91 వేల విలువైన 2.745Kgల గంజాయి– స్వాధీనం చేసుకున్నారు. అలాగే మొబైల్ ఫోన్–లను కూడా స్వాధీనం చేసుకున్నారు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## షాకింగ్ వీడియో..కాలయముడిలా దూసుకొచ్చిన కారు.. క్షణాల్లో గాల్లో కలిసిన టీచర్ ప్రాణం



**హైదరాబాద్ పెన్ పవర్:**అతివేగం..ర్యాష్ డ్రైవింగ్..కాలయముడిలా దూసుకొచ్చిన కారు..రోడ్డుకు అంతదూరంలో నిలుచున్నా వదల్లేదు..అప్పటివరకు నవ్వుతూ మాట్లాడిన వ్యక్తి.. ఉన్నట్టుండి టప్ మని శబ్దం..గాల్లో కెగిరి పల్టీలు కొడుతూ దాదాపు వందమీటర్ల దూరంలో పడిపోయాడు..పైపైనే ప్రాణాలు గాల్లో కలిశాయి. బాడీ చలనం లేకండా పడిపోయింది..అక్కడున్న వారంతా షాక్.. ఏంజరిగిందని.?శనివారం (మార్చి 29) తమిళనాడులో సాలెం ప్రాంతంలో ఈ షాకింగ్ ఘటన జరిగింది. రోడ్డు పక్కన బైక్?పై ఉన్న వ్యక్తిని అతివేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. కారు వేగానికి ఆ వ్యక్తి దాదాపు 30 అడుగుల ఎత్తుకు ఎగిరి దాదాపు100 మీటర్ల దూరంలో పడిపోయాడు. పడినోడు మళ్లా లేవలేదు.గాల్లో ఉండగానే ప్రాణాలు పోయాయి. క్షణాల్లో జరిగిన ఈ విషాద ఘటన చూసిన అక్కడి వారంతా ఏం జరిగిందో తెలియక కొన్ని నిమిషాలపాటు షాక్ లో ఉన్నారు. తేరుకొని డెడ్ బాడీని చూసి బోరున విలపించారు. ఈ షాకింగ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.
ఆ వీడియోలో ఒక టీచర్ అని చెప్పబడుతున్న ఆ వ్యక్తి రోడ్డు పక్కన ఒక మహిళతో నిలబడి ఉండగా వెనుక నుండి ఓ కారు వేగంగా వచ్చి ఢీకొట్టినట్లు కనిపిస్తుంది. టీచర్ గాల్లోకి ఎగిరి రోడ్డు పక్కన పడతున్న దృశ్యాలు సినిమా యాక్సిడెంట్ సీన్లను తలపించింది. కారు డ్రైవర్ కంట్రోల్ తప్పి ఆ టీచర్ ను ఢీకొట్టి పారిపోయినట్లు సీసీకెమెరా ఫుటేజీలో కనిపిస్తోంది.

## మయన్మార్, థాయ్‌లాండ్‌లో పెను విపత్తు... 1000 దాటిన మృతుల సంఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:**మయన్మార్, థాయ్‌లాండ్‌లను శుక్రవారం నాడు రెండు భారీ భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. ఈ ప్రకృతి విపత్తు కారణంగా మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. రెండు దేశాల్లో కలిపి మృతుల సంఖ్య 1000 దాటిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఒక్క మయన్మార్‌లోనే 1002 మంది చనిపోయినట్లు మయన్మార్ మిలిటరీ అధికారులు తెలిపారు. మరో 2,370 మందికి గాయాలైనట్లు వెల్లడించారు. శిథిలాల కింద చిక్కుకున్న క్షతగాత్రులను రెస్క్యూ సిబ్బంది రక్షించి ఆసుపత్రులకు తరలిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇక బ్యాంకాక్‌లో 10 మంది మృతిచెందగా... ఓ భారీ భవనం కూలిన ఘటనలో సుమారు 100 మంది వరకు నిర్మాణ కార్మికులు గల్లంతైనట్లు అధికారులు పేర్కొన్నారు. మరోవైపు ఈ విపత్తు వల్ల మరణాలు 10వేలు దాటొచ్చని అమెరికా ఏజెన్సీ హెచ్చరించడం గమనార్హం. కాగా, పెను విలయంతో అతలాకుతలమైన మయన్మార్, థాయ్‌లాండ్‌లకు ప్రపంచ దేశాలు ఆపన్నహస్తం అందిస్తున్నాయి. ఇప్పటికే భారత్ 15 టన్నుల సహాయక సామాగ్రిని పంపించింది.

## ట్రైనింగ్ కోసమని హైదరాబాద్ వచ్చారు.. శ్రీశైలం వెళ్తుండగా యాక్సిడెంట్.. డీసీపీ మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**నల్లమల్లలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ట్రైనింగ్ కోసమని హైదరాబాద్ వచ్చిన సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్.. శ్రీశైలం వెళ్తుండగా ఘోర ప్రమాదం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లాలో శ్రీశైలం వెళ్లే దారిలో ఘాట్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో డీసీపీతో పాటు మరో మరో వ్యక్తి చనిపోయిన ఘటన తీవ్ర విషాదానికి గురిచేసింది. త్వరలో డీజీపీగా ప్రమోషన్ పొందే ముందు చనిపోవడం కుటుంబ సభ్యులను, డిపార్ట్ మెంట్ ను విషాదంలో ముంచేసింది. వివరాల్లోకి వెళ్తే.. మహారాష్ట్ర క్యాడర్ కు చెందిన ఐపీఎస్ ఆఫీసర్ సుధాకర్ పథారే మిడ్ ట్రైనింగ్ కోసం హైదరాబాద్ వచ్చారు. శ్రీశైలం సందర్శించేందుకు బంధువుతో కలిసి ఇన్నోవాలో వెళ్తున్న క్రమంలో సడెన్ యాక్సిడెంట్ జరిగింది. నల్లమల్ల మార్గంలో దోమలపెంట సమీపంలో ఘాట్ రోడ్డు వద్ద జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరూ మరణించారు. ఆర్టీసీ బస్, ఇన్నోవా ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.

సుధాకర్ పథారే.. ముంబైలో డీసీపీగా విధులు నిర్వర్తిస్తున్నారు. వరుసకు సోదరుడైన భగవత్ కొడాకేతో కలిసి శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో శ్రీశైలం దర్శనం కోసం వెళ్తూ ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే కల్వకుర్తి ఆస్పత్రికి తీసుకొచ్చారు. అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు డాక్టర్లు. డీసీపీ తలకు తీవ్ర గాయాలు కావడంతో అంతర్గతంగా రక్తస్రావం అయ్యింది, మరో వ్యక్తికి కాలు విరగడంతో పాటు బాడీలో పెద్ద గాయాలు కావడంతో ఇద్దరూ చనిపోయినట్లు డాక్టర్లు చెప్పారు. పోస్ట్ మార్టం జరుగుతుందని, ఈ ఘటనకు సంబంధించి దర్యాప్తు చేస్తున్నట్లు నాగర్ కర్నూల్ ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు. ఇద్దరూ సీట్ బెల్ట్ పెట్టుకోలేదని చెప్పారు.

**డీసీపీ మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మహారాష్ట్ర పోలీస్ శాఖ:**

డీసీపీ మరణవార్త తమను తీవ్రంగా కలచివేసిందని ముంబై పోలీసులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుధాకర్ పథారే సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ అని.. ముంబై పోర్ట్ జోన్, నవీ ముంబై ప్రాంతాలలో ఆయన చేసిన సేవలు అనిర్వచనీయమని అన్నారు. డిపార్ట్ మెట్ తరపున, సహ ఉద్యోగులుగా, స్నేహితులుగా ఆయన కుటుంబ సభ్యలకు సానుభూతి ప్రకటిస్తున్నట్లు ఎక్స్ లో పోస్ట్ చేశారు.

# హైదరాబాదీలకు బ్యాడ్ న్యూస్.. భారీగా పెరగనున్న మెట్రో ఛార్జీలు..? ఎంత పెరగొచ్చంటే..





**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్ చెప్పనుంది. ఛార్జీలు భారీగా పెంచేందుకు రంగం సిద్ధం చేసింది ఎ అండ్ టీ సంస్థ. హైదరాబాద్ లో ఉన్న మూడు కారిడార్లలో టికెట్ రేట్లు పెంచే కసరత్తు మొదలుపెట్టారు అధికారులు.

మెట్రో 2017 లో ఏర్పాటు చేసిన నాటి నుంచి ఇప్పటి వరకు సంస్థ నష్టాలలోనే ఉందని, అందుకే లాస్ ను తగ్గించుకునేందుకు ఛార్జీలు పెంచాలని భావిస్తున్నారు. అధికారిక సమాచారం ప్రకారం మెట్రో నష్టాలు 6 వేల 5 వందల రూపాయలు దాటిన పరిస్థితుల్లో పెంపు తప్పదనే నిర్ణయానికి వచ్చారు. మెట్రో ప్రాజెక్ట్ ను నాన్ పర్ఫార్మింగ్ అస్సెట్ గా మిగిలి పోకుండా ఉంచేందుకు ఛార్జీల పెంపు తప్పదని అంటున్నారు.

**పెరుగుతున్న ఖర్చులు.. చాలీ చాలని రెవెన్యూ:**

ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో ఛార్జీలు కనిష్టంగా 2 కిలోమీటర్లకు 10 రూపాయల నుంచి గరిష్టంగా 26 కిలోమీటర్ల మేర 60 రూపాయలుగా ఉన్నాయి. ఇప్పుడు పెంచనున్న ఛార్జీలతో దాదాపు 5 లక్షల ప్రయాణికులపై భారం పడనుంది. "ఛార్జీలపై ఆధారపడకుండా ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్నప్పటికీ.. ఆశించినంత ఆదాయం రావటం లేదు. పెరుగుతున్న ఇన్ పుట్ కాస్ట్ ను తగ్గించేందుకు ఛార్జీల పెంపు తప్పనిసరి. కంపెనీ ఫైనాన్షియల్ స్టేట్ మెంట్ ఇంప్రూవ్ చేసేందుకు కఠిన నిర్ణయం తీసుకోక తప్పడం లేదు" అని సంస్థ ప్రకటించింది.

**ఢిల్లీ, బెంగళూర్ లో ఛార్జీలు ఎలా ఉన్నాయి:**

బెంగళూర్ లో ఇటీవలే ఛార్జీలు పెంచారు. 25 కి.మీ. దాటితే గరిష్టంగా 90 రూపాయల వరకు ఛార్జీలు పెంచారు. ఢిల్లీలో మెట్రో ఛార్జీలను 2017లో పెంచారు. తాజాగా బెంగళూర్ లో 44 శాతం పెంచారు. దీంతో హైదరాబాద్ మెట్రో కూడా ఛార్జీలు భారీగానే పెంచనున్నట్లు తెలుస్తోంది. కనీసం 30 శాతం పైనే ఈ సారి ఛార్జీలు పెంచనున్నట్లు సమాచారం.

## మయన్మార్ భూకంపం.. 16 వందలు దాటిన మృతుల సంఖ్య..

# ఇంకా శిథిలాల కిందే వందల మంది..



**హైదరాబాద్ పెన్ పవర్:** భూకంపం ధాటికి మయన్మార్ తీవ్రంగా దెబ్బతిన్నది. భూకంపం కారణంగా చనిపోయిన మయన్మార్ ప్రజల సంఖ్య శనివారం రోజుకు(మార్చి 29, 2025) 16 వందల 44కు పెరిగింది. 3 వేల 408 మంది గాయపడ్డారు. 139 మంది ఆచూకీ దొరకలేదు. ఈ విషయాన్ని స్వయంగా మయన్మార్ మిలటరీ కౌన్సిల్ వెల్లడించింది. సాగింగ్, మండాలే, క్యాక్సే, పైన్ ఊ ల్విన్, ష్వేబోతో సహా అనేక పట్టణాల్లోని భవనాలు కుప్పకూలాయి. శుక్రవారం రోజు మయన్మార్ లో 7.7 తీవ్రతతో భూకంపం సంభవించి ఇళ్లు, పెద్ద పెద్ద భవంతులు, హోటళ్లు, ఆలయాలు, వంతెనలు నిమిషాల్లో నేలమట్టమైన సంగతి తెలిసిందే. శిథిలాలు తొలగించే కొద్దీ మృతుల సంఖ్య పెరుగుతూ పోతోంది.

మయన్మార్ ప్రభుత్వం అంతర్జాతీయ సాయం కోరింది. భారత ప్రభుత్వం ఇప్పటికే మయన్మా?
కు రెస్క్యూ టీమ్స్?ను,
 వైద్యులను, మెడిసిన్స్?ను పంపింది. మండాలేలోని అతి పురాతనమైన 'మండాలే ప్యాలెస్'తీవ్రంగా దెబ్బతిన్నది. సాగింగ్ టౌన్‌షిప్‌లోని ఒక వంతెన పూర్తిగా కుప్పకూలింది. రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగాయి. శిథిలాలు తొలగిస్తూ క్షతగాత్రులను బయటికి తీసుకొస్తున్నాయి. కొన్నిచోట్ల ఆలయ గోపురాలు కూలిపోయాయి. ప్రధాన రహదారులు దెబ్బతిన్నాయి. పలు మసీదుల్లోని పైకప్పులు కూలిపోయాయి. రంజాన్ కావడంతో మసీదుల్లో పెద్ద సంఖ్యలో ముస్లింలు ప్రార్థనలు చేస్తున్నారు. మయన్మార్‌లో వచ్చిన భూకంపం అత్యంత శక్తిమంతమైందని అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకటించింది. రెండేండ్ల కింద ఇంతే తీవ్రతతో టర్కీ, సిరియాలో భూకంపం సంభవించిందని గుర్తు చేసింది. అప్పుడు భారీగా ప్రాణనష్టం చోటు చేసుకున్నదని తెలిపింది. ముఖ్యంగా మయన్మార్, థాయ్‌లాండ్ జనసాంద్రత అత్యధికంగా ఉన్న ప్రదేశాలు కావడంతో వీటిని రెడ్ ఈవెంట్లుగా పరిగణిస్తామని వెల్లడించింది. రెండేండ్ల కింద టర్కీలో 7.8 తీవ్రతతో భూకంపం సంభవించడంతో 53 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మయన్మార్, థాయ్?లాండ్?లోనూ భారీగా ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని తెలిపింది.

# మనోళ్ల దగ్గర కుప్పలు కుప్పలుగా బంగారం : 10 దేశాల కంటే ఎక్కువే..

**హైదరాబాద్ పెన్ పవర్:**చారిత్రాత్మకంగా భారతీయ కుటుంబాలకు బంగారానికి విడదీయలేని సంబంధం ఉంది. కుటుంబంలో ఏదైనా చిన్న శుభకార్యం జరిగినా లేక పండుగ వచ్చిన ముందుగా బంగారం కొనుగోలును శుభప్రదంగా భావిస్తుంటారు భారతీయులు. అందుకే తమకు ఉన్నంతలో కనీసం కాసైనా బంగారం కొంటుంటారు. పైగా ద్రవ్యోల్బణం సమయంలో డబ్బు విలువను కోల్పోతున్నందున విలువైన ఈ లోహంలోకి ప్రజలు తమ సంపదను మార్చుకుని స్టోర్ చేసుకోవటం వల్ల సేఫ్ హెవెన్ స్థానాన్ని పసిడి సంపాదించుకుంది.



పెళ్లిళ్లు, పేరంటాలు, సంబరాలు, సందళ్ల సందర్భం ఏదైనా గోల్డ్ కొనటం భారతీయ సంప్రదాయంలో భాగంగా ఉంది. నగరాల్లో కంటే గ్రామీణ ప్రజలు తమ తక్షల రుణ అవసరాలను తీర్చుకోవటానికి ఈ బంగారాన్ని ఉపయోగించుకుంటుంటారు. వ్యవసాయానికి అవసరమైన రుణాలను పొందటానికి బ్యాంకుల్లో తనఖా పెడుతుంటారు. అందుకే ప్రపంచంలో చైనా తర్వాత ఇండియా అతిపెద్ద పసిడి వినియోగదారుగా నిలిచింది.

**10 దేశాల కంటే ఎక్కువ బంగారం..**

ప్రస్తుతం అమెరికాకు చెందిన %నూదీజ% బ్యాంక్ ఇచ్చిన నివేదిక ప్రకారం ప్రపంచంలోని 10 సెంట్రల్ బ్యాంకుల కంటే ఎక్కువ బంగారాన్ని భారతీయ ప్రజలు కలిగి ఉన్నారని వెల్లడించింది. దీని ప్రకారం దాదాపు 25 వేల టన్నుల గోల్డ్ భారతీయ కుటుంబాల వద్ద ఉన్నట్లు తన తాజా అంచనాల్లో వెల్లడించింది. అమెరికా, జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్, రష్యా, చైనా, స్విడ్జర్లాండ్, ఇండియా, జపాన్, తుర్కియా సెంట్రల్ బ్యాంకులు సంయుక్తంగా కలిగి ఉన్న పసిడి నిల్వల కంటే భారతీయ ప్రజల వద్ద ఎక్కువ బంగారం ఉందని నివేదిక వెల్లడించింది. భారతీయ కుటుంబాలు ప్రైవేట్ బంగారం యాజమాన్యంలో ముందంజలో ఉండగా.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు కూడా ఇటీవలి సంవత్సరాల్లో తమ పసిడి నిల్వలను పెంచుకునేందుకు కొత్త కొనుగోళ్లను భారీగా పెంచాయి. ఆర్థిక అస్థిరతల సమయంలో వాటిని ఎదుర్కోవటానికి బంగారాన్ని రక్షణగా నిలుస్తుందని భావిస్తున్నందున అనేక సెంట్రల్ బ్యాంకులతో పాటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా తన గోల్డ్ నిల్వలను క్రమంగా పెంచుకుంది. ఇండియన్స్ పసిడిని కొనుగోలు చేస్తుండటం దేశ ఆర్థిక, సాంస్కృతిక నిర్మాణంలో దాని ప్రాముఖ్యతను నొక్కి చెబుతోంది.

# జర భద్రం.. హైదరాబాద్‌లో ఈ హాస్పిటల్స్‌కు పొరపాటున కూడా పోవొద్దు..!

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రజల ఆరోగ్యం అంటే వ్యాపార సరుకు అన్నట్లుగా మారింది పరిస్థితి. పేరుకు ముందు డాక్టర్ అని చేర్చుకుంటే సరి.. డబ్బులు రాలుతాయి అన్న ధోరణిలో అక్రమంగా, అర్హత లేకున్నా వైద్యం చేస్తున్నారు చాలా మంది. ఈ నకిలీ డాక్టర్లపై వైద్య ఆరోగ్య శాఖ కొరడా ఝుళిపించింది. అధికారులు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో శనివారం (మార్చి 29) ఒక ఆస్పత్రిని సీజ్ చేయటమే కాకుండా ఐదుగురు నకిలీ డాక్టర్లపై కేసులు నమోదు చేశారు.



పలు ఆస్పత్రులపై దాడులు చేసిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు.. గండిపేట్ మండలం మంచిరేవుల గ్రామంలో కొనసాగుతున్న ఆరోన్ అనే ప్రైవేట్ హాస్పిటల్ ను సీజ్ చేశారు. మార్చి 24న ఫోర్జరీ డాక్యుమెంట్లతో మోసం చేసిన కేసులో నిందితురాలు, నకిలీ లేడీ డాక్టర్ ఏలియమ్మ సెబాస్టియన్ నడిపిస్తున్న ఆరోన్ ఆస్పత్రిని మూసివేయాలని ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. అధికారులు హెచ్చరించినప్పటికీ యధేచ్ఛగా ఆస్పత్రిని నడిపిస్తున్నారు. దీంతో రంగారెడ్డి జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆసుపత్రి పై దాడి చేసి సీజ్ చేశారు. అదేవిధంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తనిఖీల్లో భాగంగా ఐదుగురు నకిలీ ఆర్ఎంపి డాక్టర్లను గుర్తించి వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు అధికారులు. కానీ ఈ నకిలీ ఆర్ఎంపి డాక్టర్లపై కేసులు నమోదైనా యధావిధిగా క్లినిక్ లు కొనసాగిస్తున్నందున జిల్లా వైద్యాధికారులు 5 క్లినిక్ లను సీజ్ చేశారు. కొండాపూర్ లోని న్యూ హఫీజ్ పేట్ మార్తాండ నగర్ వెంకటేశ్వర క్లినిక్, కవిత ఫస్ట్ ఎయిడ్ సెంటర్, ప్రేమ్ నగర్ బి బ్లాక్ లోని శ్రీ సాయి ఫస్ట్ ఎయిడ్ సెంటర్, గణేష్ మండపం వద్ద రెహమానియా క్లినిక్, మదీనగూడ ఎస్?బిఐ బ్యాంక్ ఎదురుగా ఉన్న కిరణ్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లను సీజ్ చేశారు.

సందర్భంగా డాక్టర్ బి. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.. "అరోన్ హాస్పిటల్ యాజమాన్యం ఆసుపత్రి పర్మిషన్ రెన్యువల్ కొరకు సమర్పించిన డాక్యుమెంట్లలో రెంటల్ అగ్రిమెంట్ ఫోర్జరీ డాక్యుమెంట్ గా విచారణలో తేలింది. దీంతో ఆసుపత్రి సమర్పించిన రెంటల్ అగ్రిమెంట్ నకిలీదని బిల్డింగ్ యజమాని పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు నకిలీ లేడీ డాక్టర్ ను పోలీసులు అరెస్టు చేశారు. ఆసుపత్రికి ఉన్న అనుమతులను మార్చి 19వ తేదీన రద్దు చేశారు. కానీ రద్దు చేసిన అనంతరం అనుమతులు తిరిగి పొందేంతవరకు ఆసుపత్రిని మూసి ఉంచాల్సిందిగా నోటీసులు జారీ చేశారు. అయినా ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఆసుపత్రి యజమాన్యం యధావిధిగా కొనసాగిస్తుండడంతో సీజ్ చేశాము" అని చెప్పారు.

వైద్య ఆరోగ్య శాఖ నుంచి అనుమతులు, అర్హతలు లేకుండా నకిలీ డాక్యుమెంట్లను క్రియేట్ చేసి ఆసుపత్రులను, క్లినికులను కొనసాగిస్తే సహించేది లేదని.. అటువంటి ఆస్పత్రులను ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం- 2010 ప్రకారం సీజ్ చేస్తామని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి వెంకటేశ్వర్ రావు హెచ్చరించారు.

# వీరికి లేదు భయం - తినేశారు చౌక బియ్యం

**హైదరాబాద్ పెన్ పవర్:**ఉమ్మడి కడప జిల్లాలో చౌక బియ్యం అక్రమ రవాణా సంచలనంగా మారింది ఒకవైపు చౌక బియ్యం అక్రమ రవాణాపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతున్న పాతాళం వరకు పాతుకుపోయిన చౌక బియ్యం అక్రమ రవాణా మాఫియా ఏమాత్రం లెక్కచేయడం లేదు మిల్లులో అక్రమంగా ఉంచిన బియ్యం నిలువలను అధికారుల కళ్ళు మూసి రాష్ట్ర సరిహద్దులను దాటిస్తున్నారు బద్వేలు నియోజవర్గంలో బద్వేలు పట్టణం పోరుమామిళ్ల కలసపాడు కాశినాయన ప్రాంతాల్లో రేషన్ బియ్యం దాచి ఉంచేందుకు చౌక బియ్యం మాఫియా సుమారు 10 వరకు ప్రైవేట్ గోడౌన్లు ఏర్పాటు చేసుకున్నారు ఈ విషయం సంబంధిత అధికారులకు కూడా బాగా తెలుసు ఇటీవల పలు లారీల చౌక బియ్యం అధికారులు పట్టుకున్నప్పటికీ వారు మాత్రం లెక్కచేయడం లేదు ఈ వ్యవహారం పూర్తిగా మితిమీరిపోయి తాజాగా డిజిపి హరీష్ కుమార్ గుప్తా దృష్టికి వెళ్ళింది అమరావతిలో శుక్రవారం డిజిపిని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు ఫిర్యాదులో పేర్కొన్న బడ సగ్లర్లతోపాటు విజిలెన్స్ అధికారులు పౌర సరఫరాల శాఖ అధికారులు గుర్తించిన ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు వీరిపై పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని ప్రయత్నాలు సఫలం కాలేదు ప్రస్తుతం తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు చౌక బియ్యం విచ్చలవిడిగా అక్రమ రవాణా జరుగుతుంది పోలీసులు విజిలెన్స్ అధికారుల దృష్టిలో స్మగ్లర్ జాబితా ఉన్నప్పటికీ ఏమాత్రం నిఘా పెట్టడం లేదు రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి వీరి వ్యవహారం చేరింది

## విలేకరులపై దాడులు తగదు

**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్ర వ్యాప్తంగా విలేకరులపై జరుగుచున్న దాడులపై ప్రభుత్వాలు తగు చర్య తీసుకోవాలని కడప జిల్లా ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య, దళిత ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజా సమస్యలపై జీతభత్యాలు లేకుండా సమస్యల సాధనకై కృషి చేస్తున్న పత్రికా విలేకరులపై దాడిని సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని వారు అన్నారు. విజయవాడలో ప్రజాపాలన దినపత్రిక స్టేట్ బ్యూరో పీతల అప్పాజీ పై అక్కడ ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది దాడి చేయడం అనేది దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నాం అని అన్నారు. ఆస్పత్రిలో ఓపి విభాగంలో రోగులు అధికంగా ఉండటం దృష్ట్యా వారికి కనీస సదుపాయాలు కల్పించాలనే విధంగా ఉన్నటువంటి విధానాన్ని వార్త కవరేజ్ కి చేస్తున్న అప్పాజీ పై దాడి చేసి సెల్ఫోన్ లాక్కొని తీవ్ర పథజాలంతో దూషించడాన్ని ఖండిస్తున్నాం అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రవ్యాప్తంగా విలేకరులపై జరుగుచున్న దాడులను అరికట్టాలని, విలేకరులకు రక్షణ కల్పించాలని అప్పాజీ పై దాడి చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలకు వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విలేకరులకు దాడులను అరికట్టే విధంగా ఒక టీం ఏర్పాటు చేసి న్యాయపరంగా విలేకరులకు భద్రత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా విలేకరుల పట్ల ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు వారి సేవలు వినియోగించుకొని రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలి తప్ప విలేకరులపై దాడులు చేయడం అనేది సభ్య సమాజం లో సిగ్గుచేటని అన్నారు. ఈ సందర్భంగా బద్వేల్ తహసిల్దార్ ఉదయ భాస్కర్ రాజుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు బత్తలకూరి కేశవయ్య, సిపిఐ నాయకులు ఆకా చంద్రశేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పెద్దులపల్లి శిఖామణి,పడిగ వెంకటరమణ, నానబాల వెంకటేశ్వర్లు, నాగిపోగు ప్రసాద్, డిబిఎఫ్ నాయకులు చిన్నయ్య, యమ్మని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించే తెలుగు సంవత్సరాది

- విశ్వావసు తెలుగు సంవత్సర ప్రాముఖ్యతను తెలిపిన ప్రముఖ జ్యోతిష్య పండితులు చక్రధర సిద్ధాంతి
- ఆర్థిక సమృద్ధికి పెట్టింది పేరు విశ్వావసు నామ తెలుగు సంవత్సరమని వెల్లడించారు
- రాష్ట్ర నంది అవార్డు గ్రహీత, జ్యోతిష్య చక్రవర్తి, ప్రముఖ జ్యోతిష్య పండితులు, దైవాజ్ఞ రత్న డాక్టర్ చక్రధర సిద్ధాంతి.



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలుగు సంవత్సరాది ఉగాది నేపథ్యంలో విశ్వావసు నామ సంవత్సర విశేషాలను ఆయన శనివారం తెలుగు ప్రజలకు తెలియజేసారు. విశ్వానికి ప్రతిరూపం శ్రీ విశ్వాస నామ సంవత్సరమని చెప్పిన చక్రధర్ సిద్ధాంతి..., ముందుగా తెలుగు ప్రజలందరికీ.., శ్రీ విశ్వాస నామ సంవత్సర ఉగాది శు భాకాంక్షలు తెలియజేశారు.

శ్రీ విశ్వావసు అంటే అష్ట వసూలు ఈ భూమి మీదకు వచ్చిన దినమని పేర్కొన్నారు. ఉగస్య ఆది అనేదే ఉగాదని,.., “ఉగ” అనగా నక్షత్ర గమనం – జన్మ – ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయిందన్నారు చక్రధర సిద్ధాంతి. ఇంకొకవిధంగా చెప్పాలంటే, ‘యుగం’ అనగా రెండు లేక జంట అని కూడా అర్థం వస్తుందని.., ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే.. ద్వయ సంయుతం ‘యుగం’ కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయిందనీ..., అదే ఉగాది గాను, తెలుగు సంవత్సరాదిగా ప్రాచుర్యం పొందని వివరించారు. ంపురాణాల ప్రకారం, చైత్ర మాసం శుక్ల పక్షం శుద్ధ పాడ్యమి తిథి నాడు అంటే ఉగాది రోజున సృష్టి ప్రారంభమైనట్లు పండితులు చెబుతారనీ.. వేదాలను తస్కరించిన సోమకుడిని హతమార్చి మత్స్యావతారంలో ఉండే విష్ణువు వేదాలను బ్రహ్మ దేవుడికి అప్పగించిన శుభ తరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం “ఉగాది”ఆచరణలోకి వచ్చిందని..,. చైత్ర శుక్ల పాడ్యమి తిథి నాడే ఈ విశాల ప్రపంచాన్ని బ్రహ్మదేవుడు సృష్టించినట్లు పురాణాల ద్వారా తెలుస్తోందనీ,. అందుకే సృష్టి ఆరంభానికి సంకేతంగా ఉగాది పండుగను జరుపుకుంటారని వివరించారు.

యుగ ప్రారంభానికి నాంది పలికిన రోజు ఉగాది కనుకనే...ఈ రోజున పంచాంగ శ్రవణం చేయడం వల్ల సకల శుభాలను చేకూరుస్తుందని తెలియజేశారు. తెలుగు సంవత్సరాది రోజున ఉగాది పచ్చడికి ప్రత్యేక స్థానం ఉందని చెప్పిన చక్రధర్ సిద్ధాంతి.., షడ్రుచుల కలయికే ఉగాది పచ్చడికి ప్రతిరూపమన్నారు. మానవ జీవితం కూడా షడ్రుచులతో మిళితమై ఉంటుందన్నారు.

తెలుగు వారి క్యాలెండర్ ఉగాది నుంచి ప్రారంభం అవుతుందనీ..., ఈ తెలుగు నూతన సంవత్సరం మొదటి రోజుని ఉగాదిగా జరుపుకుంటామన్నారు. దీనికి కారణం ప్రకృతి సహజత్వమనీ.., మనిషి ప్రకృతికి, కాలానికి అనుగుణంగా జీవిస్తున్నాడని చెప్పారు. కనుక ప్రకృతి నూతనంగా మారినప్పుడు.. మనిషి జీవన విధానం కూడా నూతనంగా మొదలవుతుందనీ తెలియజేశారు. హిందూ పంచాంగం ప్రకారం ఒకొక్క తెలుగు సంవత్సరానికి ఒకొక్క పేరు ఉంటుంది. ఈ ఏడాది ఉగాది పేరు విశ్వావసు నామ సంవత్సరమనీ చక్రధర సిద్ధాంతి వెల్లడించారు.

మార్చి 30 వ తేదీ ఆదివారం పాడ్యమి తిథి నుంచి ఈ విశ్వవాసు సంవత్సర మొదలు కానున్న నేపథ్యంలో ఈ ఏడాది మనిషి జీవితం ఎలా సాగనుంది..,ఆదాయ, వ్యయాలు, కష్ట, సుఖాలు, వ్యాధులు వంటి అనేక విషయాలను తెలుసుకోవాలని భావిస్తామన్నారు. ఈ ఏడాదిలో మొక్కలు పెరుగుదల అంతంత మాత్రంగానే ఉంటుందనీ.,. దీంతో రైతులకు ఫలాలను కూడా మోస్తరు రేటుతో ఇస్తాయన్నారు. సంపద అధికంగా ఉండదు. అదే సమయంలో అసలు ఈ రోజు చేతిలో డబ్బులు లేవు అనే రోజు ఉండదని తెలిపారాయన. ఈ సంవత్సరంలో వర్షాలు అధికంగా పడవు లేదా కరువు కూడా ఏర్పడదన్నారు. అంటే వర్షాలు సమృద్ధిగానే కురుస్తాయన్నారు . దొంగతనం భయం పెరుగుతుందనీ,. కొత్త వ్యాధులు లేదా ప్రతిచోటా ఒకే వ్యాధి వ్యాపించడం వంటి అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు దురాశతో నిండి ఉంటారనే విషయాన్ని సిద్ధాంతి బహిరంగపరిచారు. రాజకీయాల్లో కూడా విప్లవాత్మక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందన్నారు..

ముఖ్యంగా విశ్వావసు తెలుగు సంవత్సరం ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందిస్తుందనీ.., యువతకు భక్తి మార్గాన్ని చూపిస్తుందని తెలిపారు. విశ్వావసు సంవత్సరం ఆదివారం రావడం వల్ల.., సూర్యుడు తన ఆధిపత్యాన్ని కొనసాగించే అవకాశం ఉందన్నారు. దీంతో ఎండలు కూడా మండే సందర్భం లేకపోలేదన్నారు.

ఉగాది పండగ రేవతి నక్షత్రంతో ప్రారంభమవుతుందనీ..,

ఈ నక్షత్రంలో ఏడాది ప్రారభం కావడం వలన ప్రజలు సౌమ్యంగా ఉంటారని చెప్పారు. ఈ నక్షత్రం వలన కలిగే శుభ ఫలితాలను మార్గశిర మాసంలో చూడవచ్చునన్నారు. ఈ సంవత్సరంలో సంపద సమృద్ధిగా ఉంటుందనీ,... ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లగలరన్నారు. ఉగాది ప్రారంభంలో ఐంద్ర యోగం ఉంటుందనీ..,. ఇది శుభ యోగంగా పరిగణించబడుతుందని ప్రవచించారు. కనుక ఈ సంవత్సరం రాష్ట్రానికి, దేశానికి శుభప్రదమైనదని కాంక్షించారాయన. రాష్ట్రంలో అనుకున్న పనులు నెరవేరుతాయనీ..,. పాలకులు, ప్రజలు ఇద్దరూ సంతోషంగా ఉంటారనీ ప్రముఖ జ్యోతిష్య పండితులు చక్రధర సిద్ధాంతి.., విశ్వావసు నామ తెలుగు సంవత్సరాదిలో గోచరించే ఫలితాలను వెల్లడించారు.

# షడ్రుచుల ఉగాది పచ్చడి తయారీ ..తినేటప్పుడు చదవాల్సిన శ్లోకం..!

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలుగువారికి కొత్త సంవత్సరం ఉగాది నుంచి ప్రారంభం అవుతుంది. మామూలుగా ఏ పండుగ రోజైనా స్పెషల్?గా పిండివంటలు, గారెలు, బూరెలు, పాయసం లాంటి వంటకాలు ఉంటాయి. కానీ ఉగాది స్పెషల్ మాత్రం ఉగాది పచ్చడే!. ఎన్నో ఔషధగుణాలు ఉన్న షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని ఉగాది పండుగ రోజు ఉదయాన్నే అభ్యంగన స్నానం చేసి పరగడుపున తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఆహారంలో ఉండే ఔషధ గుణాలను స్వీకరిస్తూ, జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ కొత్త సంవత్సరమంతా ఆరోగ్యంగా, ఆనందంగా సాగిపోతుందనేది పురాణ వచనం. మరీ అందరికి ఎంతో ఇష్టమైన ఆ ఉగాది పచ్చడి తయారీ ఎలాగో చూద్దామా..!.



**ఉగాది పచ్చడి**

**కావలసినవి:** కొత్త బెల్లం – 100 గ్రాములు, పచ్చి మామిడి – ఒకటి (మీడియం సైజు), వేప పువ్వు – ఒక టేబుల్ స్పూన్, పచ్చి మిర్చి – రెండు (తురమాలి), ఉప్పు – చిటికెడు, చింతపండు –% పెద్ద నిమ్మకాయంత (కొత్త చింతకాయల నుంచి సేకరించినది).

**తయారీ:** బెల్లాన్ని తురిమి, అందులో కొద్దిగా నీటిని చిలకరించి పక్కన ఉంచాలి. వేప పువ్వు కాడలు లేకుండా వలిచి పువ్వు రెక్కలను సేకరించి పక్కన ఉంచాలి. మామిడి కాయ మొదలు (సొన కారే భాగం) తీసేయాలి. కాయను నిలువుగా కోసి లోపలి గింజను కూడా తీసేయాలి. ఇప్పుడు మామిడి కాయను తొక్కతోపాటు సన్నగా ముక్కలు తరగాలి లేదా తురిమి బెల్లం నీటిలో వేయాలి. చింతపండు గుజ్జును చిక్కగా రసం తీసి పై మిశ్రమంలో కలపాలి. అందులో పచ్చిమిర్చి తురుము, ఉప్పు, వేప పూత వేసి కలపాలి. ఈ మిశ్రమం చిక్కగా ఉంటుంది. మరింత రుచి కోసం చెరకు ముక్కలు, మిగుల మగ్గిన అరటి పండు గుజ్జు కలుపుకోవచ్చు.

**ఈ పచ్చడి తినేటప్పుడు చదవాల్సిన శ్లోకం..**

**శతాయుష్యం వజ్రదేహం దదాత్యర్థం సుఖానిచ**
**సర్వారిష్టవినాశంచ నింబకందళ భక్షణమ్?”**

**అందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం శు భాకాంక్షలు**

## ఏప్రిల్ 3 న సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణ ?

మంత్రివర్గంలో విజయశాంతి కి చోటు?



**హైదరాబాద్:** తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు దీరి దాదాపు యేడాదిన్నర కావస్తోంది. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డితో పాటు మరో 11 మంది మంత్రులుగా బాధ్యతలు చేపట్టారు.మంత్రి వర్గ విస్తరణ ఇప్పటివరకూ జరగలేదు. తాజాగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఏఐసీసీ పచ్చజెండా ఊపింది. ఏప్రిల్ 3న కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం ఉండే అవకాశం ఉంది. ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీకి మంత్రివర్గంలో చోటు దక్కనున్నట్లు తెలుస్తోంది.రాష్ట్ర కోర్ కమిటీ నుంచి ఏఐసీసీ వివరాలు తీసుకుంది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నుంచి అభిప్రాయాలు సేకరించింది. రేవంత్ వద్దే కీలక శాఖలు హోం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్, విద్య, జనరల్ అడ్మినిస్ట్రేషన్ వంటి కీలక శాఖలను రేవంత్ రెడ్డి తన దగ్గరే పెట్టుకున్నారు.అయితే మరో ఆరుగురిని మంత్రులుగా నియమించే అవకాశం ఉండగా ఇప్పటి వరకు కాంగ్రెస్ ఆ దిశగా అడుగులు వేయలేదు. ఇప్పుడు తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ జరగనుంది. ఉగాది తర్వాత ఒకటి రెండ్రోజుల్లోనే కొత్త మంత్రు ల ప్రమాణస్వీకారం ఉం టుందని చెబుతున్నారు.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్‌తో పాటు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం వాకిట శ్రీహరి ముదిరాజ్‌కు బెర్తులు కన్ఫామ్ అయ్యాయని అంటున్నారు. బీసీ కోటాలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్లు వినిపిస్తున్నాయి.ఎస్సీ కోటాలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది. రెడ్డి కోటాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేసులో ఉండగా, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కూడా పోటీ పడుతున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీలు మీర్ అమీర్ అలీఖాన్, విజయశాంతి పేర్లు వినిపిస్తున్నాయి.ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కూడా అవకాశం దక్కుతుందని సమాచారం.

## ఊపిరి ఉన్నంతవరకు టిడిపి పార్టీ కోసం పనిచేస్తా

తెలుగు రాష్ట్రాల్లో 43ఏళ్ల కిందట టిడిపి పార్టీని స్థాపించిన నందమూరి తారక రామారావు పార్టీలోకి చేరి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి నేతగా ఎదిగిన పల్లెపాడు ముత్తురెడ్డికి టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కర్నూలులో అరుదైన గౌరవం దక్కింది. టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం కర్నూలు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పి.తిక్కరెడ్డి అధ్యక్షతన టిడిపి పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కష్టపడ్డ సీనియర్ టిడిపి నాయకులను పార్టీ ఆవిర్భావం రోజు పూలమాల శాలువాలతో సన్మానించాలని టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపుమేరకు శనివారం కర్నూలు టిడిపి పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలో పలు నియోజకవర్గాలలోని టిడిపి సీనియర్ నాయకులను పూలమాల శాలువాలతో సన్మానించారు. అందులో భాగంగానే మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలానికి చెందిన టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లెపాడు ముత్తిరెడ్డిని జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి, కర్నూలు ఎంపీ నాగరాజు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, పూలమాల శాలువాతో ముత్తురెడ్డిని ఘనంగా సన్మానించారు.

# తెలంగాణ భవన్ పైనే రేవంత్ ఫోకస్,

### రీట్వీట్ చేసినా అక్రమ కేసులు పెడుతున్నారు- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్, మార్చి 29, (న్యూస్ పల్స్)** తెలంగాణలో రాక్షస పాలన నడుస్తోందని, హోం మంత్రి కూడా ముఖ్యమంత్రే అని బీఆర్ఎస్ నేత ఆర్ .ఎస్ .ప్రవీణ్ కుమార్ అన్నారు. రీ ట్వీట్ చేసిన వారిపై కేసులు పెడుతున్నారు, ఐటీ యాక్ట్ కు వ్యతిరేకంగా ఎఫ్ఐఆర్ లు నమోదు అవుతున్నాయని ఆరోపించారు. రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ రేవంత్ ధ్వంసం చేస్తున్నారు. ప్రజల హక్కులను కాపాడాల్సిన సీఎం హరిస్తున్నారని ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ ఆధారాలతో సహా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసింది. అసెంబ్లీ లోపలా బయటా గణాంకాలతో సహా రేవంత్ రెడ్డి తీరును బీఆర్ఎస్ ఎండగట్టింది. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పోరాడటాన్ని రేవంత్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిని రేవంత్ రెడ్డి టార్గెట్ చేసుకున్నారు. మార్చి 15 ,16 తేదీల్లో పదిహేను కేసులు పెట్టారు. ఆఖరికి రీ ట్వీట్ చేసిన వారిపై కేసులు పెడుతున్నారు. ఐటీ యాక్ట్ కు వ్యతిరేకంగా కేసులు నమోదు అవుతున్నాయి. 2023 లో కేసీఆర్ హయంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పడింది. సైబర్ నేరగాళ్ళ నుంచి ప్రజలను కాపాడాలన్న మంచి ఉద్దేశంతో ఆ బ్యూరో పెట్టారు. కానీ రేవంత్ రెడ్డి హోం మంత్రిగా ఆ సైబర్ సెక్యూరిటీ బ్యూరోను దుర్వినియోగం చేస్తున్నారు. డిజిటల్ మోసాల నుంచి ప్రజలను రక్షించాల్సిన ఆ బ్యూరో ను కేవలం బీఆర్ఎస్ సోషల్ మీడియా పై ప్రయోగిస్తున్నారు. కొందరు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు రేవంత్ రెడ్డి తొత్తులుగా పనిచేస్తూ కాపీ పేస్ట్ ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేస్తున్నారు. సైబర్ పెట్రోలింగ్ పేరుతో తెలంగాణ భవన్ పైనే ఫోకస్ చేశారు. గాంధీ భవన్, బీజేపీ ఆఫీసులు సైబర్ పెట్రోలింగ్ లో లేవు. రేవంత్ సైన్యం పేరిట కేటీఆర్ పై దారుణమైన పోస్టులు పెడితే చర్యలు లేవు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎన్ని దారుణమైన పోస్టులు పెట్టినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ? గౌతమ్ ,దిలీప్ కొణతం, క్రిశాంక్ సోషల్ మీడియా పోస్టుల్లో ఎలాంటి అసభ్యత ఉండకపోయినా కేసులు నమోదు చేస్తున్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతున్నారు. కానీ తెలంగాణ సీఎం రాజ్యాంగం ఉల్లంఘిస్తున్నా పట్టించుకోవడం లేదు. బాధితుడు, ఇన్వెస్టిగేటర్, జడ్జి అన్ని పాత్రలు సీఎం రేవంత్ రెడ్డి పోషిస్తున్నారు జైల్లో తనను ఘోరంగా చూశారని రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అన్నారు. జైల్లో తనను బాగా చూసుకున్నారని ఓ ఛానల్ అధినేతకు ఇచ్చిన ఇంటర్వ్యూ లో స్వయంగా రేవంత్ చెప్పారు. నాగయ్య అనే తోటి ఖైదీ తనకు అన్ని చేసిపెట్టారని చెప్పారు. నాగయ్యను వాడు వీడు.. కింద కూర్చునే వాడంటూ రేవంత్ ఫ్యూడల్ మైండ్ సెట్ ను చాటుకున్నారు



రేవంత్ సోదరులు చెబితేనే.. సైబర్ పెట్రోలింగ్ జరగాల్సింది సెక్రటేరియట్ లో కానీ రేవంత్ సోదరులు చెబితే కానీ సచివాలయంలో ఫైళ్లు కదలడం లేదు. అక్కడ సైబర్ పెట్రోలింగ్ జరగాలి. ఆర్ ఆర్ టాక్స్ యథేచ్ఛగా వసూలు చేస్తున్నారు. దిలీప్ కొణతం, జర్నలిస్టు రేవతిపై వ్యవస్థీకృత నేరాల నిరోధక చట్టం కింద కేసులు పెట్టారు. వారు ఏం తప్పు చేశారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి రాష్ట్రం లో నేరాలు చేస్తున్నాయి. వాటి మీద కేసులు పెట్టండి. మేం ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదు. పోలీసు అధికారులు రేవంత్ రెడ్డికి భయపడాల్సిన అవసరం లేదు. మేం అధికారంలోకి వచ్చాక నిజాయతీ గల అధికారులను గుర్తించి ప్రోత్సహిస్తాం. మాకు ఏ ఫేవర్ అవసరం లేదు. హరీష్ రావు ను పెట్రోల్ పోసి చంపుతామన్న కాంగ్రెస్ నేతపై పోలీసులు కేసు పెట్టలేదు. గాంధీ భవన్ లో కేసుల స్క్రిప్ట్ తయారు చేస్తే.. యధాతథంగా ఎఫ్ఐఆర్ లుగా కేసులు నమోదు చేస్తున్నారు.కొడంగల్ కు చెందిన ఓ అధికారిని గొర్రెల స్కాంలో 52 రోజులు ఆకారణంగా జైల్లో పెట్టారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇప్పటికైనా భాద్యతగా పని చేయాలి. తప్పు చేస్తున్న పోలీసులకు వారి కుటుంబ సభ్యులు కౌన్సెలింగ్ చేయాలని' సూచించారు.

# ఆ ఆరుగురు విద్యార్థులు ఎక్కడ...

అమలాపురం మార్చి 29, (న్యూస్ పల్స్) తల్లితండ్రులు పిల్లల్ని చిన్నమాట అంటే కూడా పడని విధంగా ప్రస్తుత కాలంలో మనం ఉన్నామనిపిస్తుంది.. వారి జీవితాలు బాగుపడతాయనే తల్లితండ్రులు మంచి చెడులు చెపుతారు.. లేదా చేయి చేసుకుంటారు.. అంత మాత్రాన వారికి పిల్లలపై ప్రేమ లేదనా... అయితే ఇప్పుడు ఇలానే తెలిసీ తెలియని వయస్సులో పెద్దపెద్ద నిర్ణయాలు తీసుకుని తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.. బడికి వెళ్ళమని తల్లిదండ్రులు మందలించడంతో ఆరుగురు విద్యార్థులు ఇళ్లు వదిలి పారిపోయారు.. ఈసంఘటన అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆలమూరు ఖండ్రికపేటలో చోటుచేసుకుంది. అయితే అయిదుగురు విద్యార్థుల అదృశ్యం వెనుక కారణమిదే అని స్థానికంగా అనుకుంటున్నా ఐదు రోజులైనా వారి ఆచూకీ ఎక్కడా దొరకక పోవడంతో అనేక అనుమానాలు తావిస్తున్నాయి.. ఆరుగురు పిల్లల తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు.అదృశ్యమైన వారిలో ఇద్దరు బాలికలు, నలుగురు బాలురు ఉన్నారు. వీరంతా 6, 7, 8 తరగతులు చదువుతున్నారు. అలాగే వీరంతా ఒకే సమాజిక వర్గంకు చెందిన సమీప బంధువులు కూడా. అందువల్ల ఏదో బంధువులు ఇంటికి వెళ్లి ఉంటారని వీరు గాలింపు చర్యలు చేపట్టారు. ఎంతకీ ఆచూకీ దొరకక పోవడంతో పోలీసులను ఆశ్రయించారు. రావులపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 24 రాత్రి 7 గంటల సమయంలో వీరు ఆరుగురు ఇంటి నుంచి వెళ్లారు. అదృశ్యమైన వారిలో ఎనిమిదవ తరగతి చదువుచున్న కొమరగిరి కరుణ(14),గంధం సత్యనారాయణ(13),ఏడవ తరగతి చదువుచున్న మర్రి సంతోష్(14),కొమరగిరి మాధురి(12),ఆరవ తరగతి చదువుచున్న కొమరిగి పుధ్వీ వర్మ(12),కొమరగిరి పండు(12)లు ఉన్నారు.వీరిలో కరుణ, పృథ్వీ వర్మ అక్క తమ్ముళ్లు. అలాగే కరుణ ఆలమూరు బొబ్బా జయశ్రీ జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతుంది.మిగిలిన నలుగురు బాలురులు కొత్తూరు సెంటర్ జిల్లా పరిషత్ హైస్కూల్ లో చదువున్నారు.మాధురి మాత్రం రామచంద్రాపురంలో చదువుతుంది.ఆ అమ్మాయి ఉండేది రామచంద్రాపురమే.అయితే కరుణ,పృధ్వీ వర్మ లకు మాధురి పెద్దమ్మ కుమార్తె. వీళ్ల ఇంటికి ఆలమూరు వచ్చిన ఈ అమ్మాయి మిగిలిన అయిదుగురుతో కలిసి వెళ్లిపోయింది.ఆలమూరు గ్రామంలో ఒకేసారి ఆరుగురు విద్యార్థులు అదృశ్యం కావడం స్థానికంగా సంచలనం సృష్టించింది. అప్పటివరకు తమ కళ్లముందు కనిపించిన పిల్లలంతా ఒక్కసారిగా అదృశ్యం అవ్వడంతో తల్లితండ్రులు తీవ్ర ఆందోళన చేందారు.. దీంతో తల్లిదండ్రులు ఫిర్యాదు ఇచ్చిన వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. వారి ఆచూకీ కోసం అన్ని పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చారు. అలాగే మీడియా, సోషల్ మీడియాకు సమాచారం తెలిపారు. వీరి ఆచూకీ తెలిపిన వారికి రూ.10 వేలు పారితోషికం కూడా పోలీసు అధికారులు ప్రకటించారు. వీరి సమాచారం తెలిసినవారు ఆలమూరు పోలీస్ స్టేషన్ 9440904849 లేదా రావులపాలెం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం 9440796527, కొత్తపేట డిఎస్పి 8712692109 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

## ఏప్రిల్ 3 న సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణ ?

మంత్రివర్గంలో విజయశాంతి కి చోటు?



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు దీరి దాదాపు యేడాదిన్నర కావస్తోంది. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డితో పాటు మరో 11 మంది మంత్రులుగా బాధ్యతలు చేపట్టారు.మంత్రి వర్గ విస్తరణ ఇప్పటివరకూ జరగలేదు. తాజాగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఏఐసీసీ పచ్చజెండా ఊపింది. ఏప్రిల్ 3న కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం ఉండే అవకాశం ఉంది. ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీకి మంత్రివర్గంలో చోటు దక్కనున్నట్లు తెలుస్తోంది.రాష్ట్ర కోర్ కమిటీ నుంచి ఏఐసీసీ వివరాలు తీసుకుంది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నుంచి అభిప్రాయాలు సేకరించింది. రేవంత్ వద్దే కీలక శాఖలు హోం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్, విద్య, జనరల్ అడ్మినిస్ట్రేషన్ వంటి కీలక శాఖలను రేవంత్ రెడ్డి తన దగ్గరే పెట్టుకున్నారు.అయితే మరో ఆరుగురిని మంత్రులుగా నియమించే అవకాశం ఉండగా ఇప్పటి వరకు కాంగ్రెస్ ఆ దిశగా అడుగులు వేయలేదు. ఇప్పుడు తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ జరగనుంది. ఉగాది తర్వాత ఒకటి రెండ్రోజుల్లోనే కొత్త మంత్రు ల ప్రమాణస్వీకారం ఉం టుందని చెబుతున్నారు.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్‌తో పాటు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం వాకిట శ్రీహరి ముదిరాజ్‌కు బెర్తులు కన్ఫామ్ అయ్యాయని అంటున్నారు. బీసీ కోటాలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్లు వినిపిస్తున్నాయి.ఎస్సీ కోటాలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది. రెడ్డి కోటాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేసులో ఉండగా, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కూడా పోటీ పడుతున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీలు మీర్ అమీర్ అలీఖాన్, విజయశాంతి పేర్లు వినిపిస్తున్నాయి.ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కూడా అవకాశం దక్కుతుందని సమాచారం.

## ఊపిరి ఉన్నంతవరకు టిడిపి పార్టీ కోసం పనిచేస్తా

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలుగు రాష్ట్రాల్లో 43ఏళ్ల కిందట టిడిపి పార్టీని స్థాపించిన నందమూరి తారక రామారావు పార్టీలోకి చేరి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి నేతగా ఎదిగిన పల్లెపాడు ముత్తురెడ్డికి టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కర్నూలులో అరుదైన గౌరవం దక్కింది. టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం కర్నూలు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పి.తిక్కరెడ్డి అధ్యక్షతన టిడిపి పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కష్టపడ్డ సీనియర్ టిడిపి నాయకులను పార్టీ ఆవిర్భావం రోజు పూలమాల శాలువాలతో సన్మానించాలని టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపుమేరకు శనివారం కర్నూలు టిడిపి పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలో పలు నియోజకవర్గాలలోని టిడిపి సీనియర్ నాయకులను పూలమాల శాలువాలతో సన్మానించారు. అందులో భాగంగానే మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలానికి చెందిన టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లెపాడు ముత్తిరెడ్డిని జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి, కర్నూలు ఎంపీ నాగరాజు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, పూలమాల శాలువాతో ముత్తురెడ్డిని ఘనంగా సన్మానించారు.

# తెలంగాణ భవన్ పైనే రేవంత్ ఫోకస్,

### రీట్వీట్ చేసినా అక్రమ కేసులు పెడుతున్నారు- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్, మార్చి 29, పెన్ పవర్:**
తెలంగాణలో రాక్షస పాలన నడుస్తోందని, హోం మంత్రి కూడా ముఖ్యమంత్రే అని బీఆర్ఎస్ నేత ఆర్ .ఎస్ .ప్రవీణ్ కుమార్ అన్నారు. రీ ట్వీట్ చేసిన వారిపై కేసులు పెడుతున్నారు, ఐటీ యాక్ట్ కు వ్యతిరేకంగా ఎఫ్ఐఆర్ లు నమోదు అవుతున్నాయని ఆరోపించారు. రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ రేవంత్ ధ్వంసం చేస్తున్నారు. ప్రజల హక్కులను కాపాడాల్సిన సీఎం హరిస్తున్నారని ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ ఆధారాలతో సహా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసింది. అసెంబ్లీ లోపలా బయటా గణాంకాలతో సహా రేవంత్ రెడ్డి తీరును బీఆర్ఎస్ ఎండగట్టింది. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పోరాడటాన్ని రేవంత్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిని రేవంత్ రెడ్డి టార్గెట్ చేసుకున్నారు. మార్చి 15 ,16 తేదీల్లో పదిహేను కేసులు పెట్టారు. ఆఖరికి రీ ట్వీట్ చేసిన వారిపై కేసులు పెడుతున్నారు. ఐటీ యాక్ట్ కు వ్యతిరేకంగా కేసులు నమోదు అవుతున్నాయి. 2023 లో కేసీఆర్ హయంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పడింది. సైబర్ నేరగాళ్ళ నుంచి ప్రజలను కాపాడాలన్న మంచి ఉద్దేశంతో ఆ బ్యూరో పెట్టారు. కానీ రేవంత్ రెడ్డి హోం మంత్రిగా ఆ సైబర్ సెక్యూరిటీ బ్యూరోను దుర్వినియోగం చేస్తున్నారు. డిజిటల్ మోసాల నుంచి ప్రజలను రక్షించాల్సిన ఆ బ్యూరో ను కేవలం బీఆర్ఎస్ సోషల్ మీడియా పై ప్రయోగిస్తున్నారు. కొందరు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు రేవంత్ రెడ్డి తొత్తులుగా పనిచేస్తూ కాపీ పేస్ట్ ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేస్తున్నారు. సైబర్ పెట్రోలింగ్ పేరుతో తెలంగాణ భవన్ పైనే ఫోకస్ చేశారు. గాంధీ భవన్, బీజేపీ ఆఫీసులు సైబర్ పెట్రోలింగ్ లో లేవు. రేవంత్ సైన్యం పేరిట కేటీఆర్ పై దారుణమైన పోస్టులు పెడితే చర్యలు లేవు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎన్ని దారుణమైన పోస్టులు పెట్టినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ? గౌతమ్ ,దిలీప్ కొణతం, క్రిశాంక్ సోషల్ మీడియా పోస్టుల్లో ఎలాంటి అసభ్యత ఉండకపోయినా కేసులు నమోదు చేస్తున్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతున్నారు. కానీ తెలంగాణ సీఎం రాజ్యాంగం ఉల్లంఘిస్తున్నా పట్టించుకోవడం లేదు. బాధితుడు, ఇన్వెస్టిగేటర్, జడ్జి అన్ని పాత్రలు సీఎం రేవంత్ రెడ్డి పోషిస్తున్నారు జైల్లో తనను ఘోరంగా చూశారని రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అన్నారు. జైల్లో తనను బాగా చూసుకున్నారని ఓ ఛానల్ అధినేతకు ఇచ్చిన ఇంటర్వ్యూ లో స్వయంగా రేవంత్ చెప్పారు. నాగయ్య అనే తోటి ఖైదీ తనకు అన్ని చేసిపెట్టారని చెప్పారు. నాగయ్యను వాడు వీడు.. కింద కూర్చునే వాడంటూ రేవంత్ ఫ్యూడల్ మైండ్ సెట్ ను చాటుకున్నారు



రేవంత్ సోదరులు చెబితేనే.. సైబర్ పెట్రోలింగ్ జరగాల్సింది సెక్రటేరియట్ లో కానీ రేవంత్ సోదరులు చెబితే కానీ సచివాలయంలో ఫైళ్లు కదలడం లేదు. అక్కడ సైబర్ పెట్రోలింగ్ జరగాలి. ఆర్ ఆర్ టాక్స్ యథేచ్ఛగా వసూలు చేస్తున్నారు. దిలీప్ కొణతం, జర్నలిస్టు రేవతిపై వ్యవస్థీకృత నేరాల నిరోధక చట్టం కింద కేసులు పెట్టారు. వారు ఏం తప్పు చేశారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి రాష్ట్రం లో నేరాలు చేస్తున్నాయి. వాటి మీద కేసులు పెట్టండి. మేం ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదు. పోలీసు అధికారులు రేవంత్ రెడ్డికి భయపడాల్సిన అవసరం లేదు. మేం అధికారంలోకి వచ్చాక నిజాయతీ గల అధికారులను గుర్తించి ప్రోత్సహిస్తాం. మాకు ఏ ఫేవర్ అవసరం లేదు. హరీష్ రావు ను పెట్రోల్ పోసి చంపుతామన్న కాంగ్రెస్ నేతపై పోలీసులు కేసు పెట్టలేదు. గాంధీ భవన్ లో కేసుల స్క్రిప్ట్ తయారు చేస్తే.. యథాతథంగా ఎఫ్ఐఆర్ లుగా కేసులు నమోదు చేస్తున్నారు.కొడంగల్ కు చెందిన ఓ అధికారిని గొర్రెల స్కాంలో 52 రోజులు ఆకారణంగా జైల్లో పెట్టారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇప్పటికైనా భాధ్యతగా పని చేయాలి. తప్పు చేస్తున్న పోలీసులకు వారి కుటుంబ సభ్యులు కౌన్సెలింగ్ చేయాలని' సూచించారు.

# ఆ ఆరుగురు విద్యార్థులు ఎక్కడ...

**హైదరాబాద్ పెన్ పవర్:**
తల్లితండ్రులు పిల్లల్ని చిన్నమాట అంటే కూడా పడని విధంగా ప్రస్తుత కాలంలో మనం ఉన్నామనిపిస్తుంది.. వారి జీవితాలు బాగుపడతాయనే తల్లితండ్రులు మంచి చెడులు చెపుతారు.. లేదా చేయి చేసుకుంటారు.. అంత మాత్రాన వారికి పిల్లలపై ప్రేమ లేదనా... అయితే ఇప్పుడు ఇలానే తెలిసీ తెలియని వయస్సులో పెద్దపెద్ద నిర్ణయాలు తీసుకుని తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.. బడికి వెళ్ళమని తల్లిదండ్రులు మందలించడంతో ఆరుగురు విద్యార్థులు ఇళ్లు వదిలి పారిపోయారు.. ఈసంఘటన అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆలమూరు ఖండ్రికపేటలో చోటుచేసుకుంది. అయితే అయిదుగురు విద్యార్థుల అదృశ్యం వెనుక కారణమిదే అని స్థానికంగా అనుకుంటున్నా ఐదు రోజులైనా వారి ఆచూకీ ఎక్కడా దొరకక పోవడంతో అనేక అనుమానాలు తావిస్తున్నాయి.. ఆరుగురు పిల్లల తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు.అదృశ్యమైన వారిలో ఇద్దరు బాలికలు, నలుగురు బాలురు ఉన్నారు. వీరంతా 6, 7, 8 తరగతులు చదువుతున్నారు. అలాగే వీరంతా ఒకే సమాజిక వర్గంకు చెందిన సమీప బంధువులు కూడా. అందువల్ల ఏదో బంధువులు ఇంటికి వెళ్లి ఉంటారని వీరు గాలింపు చర్యలు చేపట్టారు. ఎంతకీ ఆచూకీ దొరకక పోవడంతో పోలీసులను ఆశ్రయించారు. రావులపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 24 రాత్రి 7 గంటల సమయంలో వీరు ఆరుగురు ఇంటి నుంచి వెళ్లారు. అదృశ్యమైన వారిలో ఎనిమిదవ తరగతి చదువుచున్న కొమరగిరి కరుణ(14),గంధం సత్యనారాయణ(13),ఏడవ తరగతి చదువుచున్న మద్రి సంతోష్(14),కొమరగిరి మాధురి(12),ఆరవ తరగతి చదువుచున్న కొమరిగి పుధ్వీ వర్మ(12),కొమరగిరి పండు(12)లు ఉన్నారు.వీరిలో కరుణ, పృథ్వీ వర్మ అక్క తమ్ముళ్లు. అలాగే కరుణ ఆలమూరు బొబ్బా జయశ్రీ జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతుంది.మిగిలిన నలుగురు బాలురులు కొత్తూరు సెంటర్ జిల్లా పరిషత్ హైస్కూల్ లో చదువున్నారు.మాధురి మాత్రం రామచంద్రాపురంలో చదువుతుంది.ఆ అమ్మాయి ఉండేది రామచంద్రాపురమే.అయితే కరుణ,పృధ్వీ వర్మ లకు మాధురి పెద్దమ్మ కుమార్తె. వీళ్ల ఇంటికి ఆలమూరు వచ్చిన ఈ అమ్మాయి మిగిలిన అయిదుగురుతో కలిసి వెళ్లిపోయింది.ఆలమూరు గ్రామంలో ఒకేసారి ఆరుగురు విద్యార్థులు అదృశ్యం కావడం స్థానికంగా సంచలనం సృష్టించింది. అప్పటివరకు తమ కళ్లముందు కనిపించిన పిల్లలంతా ఒక్కసారిగా అదృశ్యం అవ్వడంతో తల్లితండ్రులు తీవ్ర ఆందోళన చేందారు.. దీంతో తల్లిదండ్రులు ఫిర్యాదు ఇచ్చిన వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. వారి ఆచూకీ కోసం అన్ని పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చారు. అలాగే మీడియా, సోషల్ మీడియాకు సమాచారం తెలిపారు. వీరి ఆచూకీ తెలిపిన వారికి రూ.10 వేలు పారితోషికం కూడా పోలీసు అధికారులు ప్రకటించారు. వీరి సమాచారం తెలిసినవారు ఆలమూరు పోలీస్ స్టేషన్ 9440904849 లేదా రావులపాలెం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం 9440796527, కొత్తపేట డిఎస్పి 8712692109 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.